మెట్‌పల్లి రూరల్ : ముస్తాబైనలక్ష్మీనృసింహ స్వామి ఆలయం

యాగ మహోత్సవాలకు నర్సన్న ఆలయం ముస్తాబు

వెల్లుల్ల శివారులోని దసరా గుట్టపై వెలసిన స్వయంభూ ప్రహ్లాద సహిత లక్ష్మీనృసింహ స్వామి ఆలయం యాగ మహోత్సవాలకు ముస్తాబైంది. ఏటా దసరా ఉత్సవాల నిర్వహణతో పాటు పుష్యమాసంలో యాగ మహోత్సవాలను అత్యంత వైభవంగా చేపడుతున్నారు. నేటినుంచి 24వ తేదీ వరకు జరుగనున్న వేడుకలకు గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు. - మెట్‌పల్లి రూరల్, జనవరి 18

రోల్ మోడల్‌గా బీఆర్ఎస్ పథకాలు

కోరుట్ల : ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ కేంద్రంలో వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- కిట్‌పై మాజీ సీఎం కేసీఆర్ చిత్రాన్ని తొలగించడం హుందాతనం అనిపించుకోదు
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ

కోరుట్ల, జనవరి 18: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని ఉచిత డయాలసిస్ కేంద్రాన్ని, మెటర్నిటీ, మెడికల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను, పాథలోజికల్ ల్యాబ్, డిస్పెన్సరీని పరిశీలించి మౌలిక వసతులపై ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ దవాఖానల్లో వసతులు కల్పించామన్నారు. నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో రోగులకు ఉచిత వైద్య పరీక్షలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వ దవాఖానను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వంద పడకల ఆసుపత్రిలో పెండింగ్‌లో ఉన్న పనులు కొనసాగుతున్నాయని, ఈ నెలఖారులోగా అన్ని హంగులతో దవాఖానను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు వరంగా మారిందన్నారు. డయాలసిస్ సెంటర్‌లో 66 మంది చికిత్స పొందుతున్నారని చెప్పారు. దవాఖానలో వసతులు బాగున్నాయని, వైద్యులు ప్రజలకు అందిస్తున్న సేవలపై వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే ప్రశంసించారు.

విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి విద్యుత్ అధికారులతో గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఇక్కడ ఏడీ ఈ, ఏఈలు, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

కేసీఆర్ చిత్రాన్ని తొలగించడం హుందాతనం కాదు

కేసీఆర్ కిట్‌పై కేసీఆర్ చిత్రాన్ని తొలగించడం హుందాతనం అనిపించుకోదని ఎమ్మెల్యే చురకలంటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు ప్రజల గుండెల్లో పాతుకుపోయాయని చెరిపేస్తే చెరిగిపోయో జ్ఞాపకాలు కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే పథకాలపై వారి బొమ్మలు పెట్టుకుంటే అభ్యంతరం లేదని, గతంలో ఉన్న పథకాలపై కేసీఆర్ చిత్రాన్ని తొలగించడం భావ్యం కాదన్నారు. తమిళనాడు ప్రభుత్వం జయలలిత ప్రవేశపెట్టిన పథకాలపై ఆమె ఫొటోలను చెరిపివేయకుండా వాటినే కొనసాగించారని ఎమ్మెల్యే సంజయ్ గుర్తు చేశారు.ఆయన వెంట సూపరింటెండెంట్ సునీతారాణి, వైద్యులు జగదీశ్వర్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మైనార్టీ అధ్యక్షుడు ఫహీం, కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యుడు అన్వర్, నాయకులు ఉన్నారు.

పెగడపల్లి : వరద బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

అధికారులతో సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి

పెగడపల్లి, జనవరి 18: వచ్చే వేసవిలో ప్రజలకు తాగు నీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ విప్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండలంలో నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు సుమారు రూ.75 లక్షల నిధులు తక్షణం అవసరం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నందున, నిధుల మంజూరుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గతేడాది వరదలతో ఇండ్లు కూలిపోయిన 24 మంది బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.3200 చొప్పున నగదును ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శోభ-సురేందర్‌రెడ్డి, ఎంపీడీవో పుల్లయ్య, తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీవో మహేందర్, సూపరింటెండెంట్ చక్రధర్, ఎస్ఐ సతీశ్, సర్పంచ్ శోభారాణి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాములుగౌడ్, నాయకులు శ్రీనివాస్, మల్లారెడ్డి, తిరుపతి ఉన్నారు.

శ్రీరాముపల్లిలో జీపీ భవనం ప్రారంభం

గొల్లపల్లి, జనవరి 18: శ్రీరాముపల్లి గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అక్కడే ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిషాంత్ రెడ్డి, జడ్పీటీసీ జలంధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మాండ్లు, ఎంపీటీసీ లంబ ధనవ్వ-లక్ష్మణ్, ఉప సర్పంచ్ ఏలేటి అసిరెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, తిరుపతి రెడ్డి, వెంకటేశం, సురేందర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటర్ల దొంగల అరెస్ట్

జగిత్యాల : సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు

- జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు
- 22 విద్యుత్ మోటర్లు స్వాధీనం

జగిత్యాల రూరల్, జనవరి 18: జిల్లాలో విద్యుత్ మోటర్లు దొంగతనాలకు పాల్పడుతున్న వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు తెలిపారు. గురువారం జగిత్యాల మండలం, రాయికల్, బీర్‌పూర్, మెట్‌పల్లి మండలాల్లో వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటర్లు దొంగతనాలకు పాల్పడుతున్న నిర్మల్ జిల్లా కడెం మండలం పెద్దురుకు చెందిన చిన్న మనేని మహేశ్, బసగుట్ట నవీన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. వీరివద్ద నుంచి 22 మోటర్లు, మోటర్లు విప్పడానికి గల సామగ్రి, కారును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వరుస దొంగతనాలు జరుగుతుండడంతో అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో డీఎస్పీ వెంకట స్వామి పర్యవేక్షణలో సీఐ ఆరిఫ్ అలీఖాన్, ఎస్ఐ సదాకర్, సిబ్బందితో స్పెషల్ టీం ఏర్పాటు చేశారు. నేరస్తులను పట్టుకునే ప్రయత్నం లో భాగంగా ధరూర్ వద్ద వాహన తనిఖీలు చేపడుతుండగా అనుమానాస్పదంగా కనిపించడంతో కారును ఆపి తనిఖీలు చేస్తుండగా పట్టుబడ్డారు. వీరిపై రాయికల్, బీర్‌పూర్, మెట్‌పల్లి మండలాల్లో పలు కేసులు నమోదైనట్లు చెప్పారు. ఇందుకు పాల్పడిన ఇద్దరు నేరస్తులను కోర్టు ఎదుట హాజరు పర్చినట్లు పేర్కొన్నారు. నిందితులను పట్టుకున్న స్పెషల్ టీం సభ్యులను జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు అభినందించారు. సమావేశంలో డీఎస్పీ వెంకటస్వామి, రూరల్ సీఐ ఆరిఫ్ అలీఖాన్, ఎస్ఐ సదాకర్ పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన

జగిత్యాల రూరల్, జనవరి 18: జిల్లా మహిళా సాధికారత బృందం సభ్యులు గురువారం జగిత్యాలలోని ఉస్మాన్‌పురలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ స్వరూపారాణి, సూపర్ వైజర్లు సాహిన్ సుల్తానా, రిజ్వానా బేగం, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ అశ్వని గౌతమి, జెండర్ స్పెషలిస్ట్, అంగన్‌వాడి టీ చర్లు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరిస్తాం

ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏఎన్ఎంలు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, టీజేఎస్ అధ్యక్షులు కోదండరామ్

జగిత్యాల, జనవరి 18: తల్లిబిడ్డల ఆరోగ్యంతో పాటు, అన్ని రకాల వ్యాధుల నిర్మూలనకు కృషి చేస్తున్న రెండో ఏఎన్ఎం, యూపీహెచ్‌సీ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న 6వేల మంది ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలని విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జన సమితి అధ్యక్షుడు కోదండరాంను గురువారం కలిసి కోరారు. ఈ మేరకు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్స్ ఉద్యోగులు, వర్కర్స్ యూనియన్ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర నాయకురాలు వినతి పత్రం అందించారు. ఇక్కడ గాండ్ల మధురిమ, ఏ పద్మ, రాజేశ్వరి ఉన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తా

మేడిపల్లి, జనవరి 18 : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలో గురువారం కృతజ్ఞత ర్యాలీ నిర్వహించగా మహిళలు మంగళహారతులతో ఆది శ్రీనివాస్‌కు స్వాగతం పలికారు. పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మేడిపల్లి, భీమారం కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఏనుగు రమేశ్ రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ

ఇటిక్యాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాయికల్ : నివాళులర్పిస్తున్న జీవన్ రెడ్డి

రాయికల్, జనవరి 18: తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ అని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. ఇటిక్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పద్మశాలీ సేవా సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, తెలంగాణ తొలితరం ఉద్యమకారుడని కొనియాడారు. ఇక్కడ పద్మశాలీ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, రాయికల్ మున్సిపల్ చైర్మ న్ మోర హన్మాండ్లు, సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, బీజేపీ నాయకురాలు బోగ శ్రావణి, ఎంపీటీసీ కొమ్ముల రాధ-ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్, ప్యాక్స్ చైర్మన్ మహిపతి, పద్మశాలీ అధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు.

విశ్వశాంతి దినోత్సవం

కోరుట్ల రూరల్, జనవరి 18: కల్లూరు గ్రామశివారులోని ప్రజాపిత బ్రహ్మకుమారి నిలయంలో విశ్వశాంతి దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ వనతడుపుల అంజయ్య, ఉప సర్పంచ్ సంకె రాకేశ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, నిర్వాహకులు రాజేశ్వరి, చిద్రాల భూమయ్య, వినోద్, శైలజ, నాయకుడు చీటి వెంకట్రావ్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ నిర్మాణంకు స్థల పరిశీలన

ఇబ్రహీంపట్నం, జనవరి 18: అమ్మక్కపేట గ్రామ శివారులో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం కోసం స్థలాన్ని గురువారం మెట్‌పల్లి ఆర్డీవో మధు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామశివారులోని ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణానికి ప్రతిపాదించిన సర్వేనంబర్ 40లో పదెకరాల స్థలాన్ని తహసీల్దార్ ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈయన వెంట ఆర్ఐ రమేశ్, సర్వేయర్ రమేశ్ తదితరులు ఉన్నారు.

వికసిత్ బారత్ సంకల్ప యాత్ర

కొడిమ్యాల, జనవరి 18: పూడూర్, తుర్కాశీనగర్ గ్రామాల్లో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు పెద్ది కవిత-రవికుమార్, సయ్యద్ హైదర్, వైద్యాధికారి పరమేశ్వరి, జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ మధుసూదన్, ఉప సర్పంచ్ బండ లింగారెడ్డి, సీహెచ్‌వో రాజశేఖర్, ఎంపీవో ప్రవీణ్, తదితరులున్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

మెట్‌పల్లి రూరల్, జనవరి 18: జగ్గసాగర్ గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకుడు కోరం నవీన్, కార్యదర్శి ప్రశాంత్, నాయకులు పిడుగు తిరుపతిరెడ్డి, కొ మ్ముల రాజ్‌పాల్, బద్దం రాజేశ్, రంగు మహేశ్, బోగ గంగాధర్, బొల్లె గంగనర్సయ్య, నల్ల భూమేశ్, శ్రీరాములు పాల్గొన్నారు.

మాజీ ఉప సర్పంచ్ రిమాండ్

మెట్‌పల్లి రూరల్, జనవరి 17: కొండ్రికర్ల మాజీ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్‌ను హత్యాయత్నం కేసులో గురువారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. సీసీ రోడ్డు బిల్లుల చెల్లింపు విషయమై గ్రామంలో ఇరు వర్గాల మధ్య జరిగిన గొడవను దృష్టిలో పెట్టుకొని బుధవారం మెండె రవిపై ఇనుప రాడ్‌తో ఆకుల శ్రీనివాస్ దాడికి పాల్పడి పరారయ్యాడు. ఈమేరకు శ్రీనివాస్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి అతడి వద్ద నుంచి ఇనుప రాడ్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు.

ప్రొసీడింగ్ పత్రాల అందజేత

కోరుట్ల, జనవరి 18: పట్టణంలోని అయ్యప్ప, జ్ఞాన సరస్వతీ మాత ఆలయంలో నిర్మించనున్న బృందావన్ గార్డెన్, కమ్యూనిటీ హాల్ కోసం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ రూ.5 లక్షల నిధుల ప్రొసీడింగ్ పత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఇక్కడ ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ గురుస్వామి, అయ్యప్ప దీక్షాస్వాములున్నారు.

పెన్షనర్ల పోస్ట్‌కార్డు ఉద్యమం

జగిత్యాల, జనవరి 18: పెన్షనర్లను కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని కోరుతూ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ, మండల శాఖల బాధ్యులు ప్రధాన మంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలో సమావేశమై పోస్టు కార్డులు పంపారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, బాధ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అందుబాటులో యూరియా నిల్వలు..

డీఏవో పీ సురేశ్‌కుమార్

జగిత్యాల టౌన్, జనవరి 18: జిల్లాలో పంటలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని డీఏవో పీ సురేశ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రైవేట్, ఏఆర్ఎస్‌కే, పీఏసీఎస్‌లలో సరిపడా యూరియా నిల్వలు ఉండడంతోపాటు మార్క్‌ఫెడ్‌లో 7900 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ ఉన్నందున రైతులు ఆందోళన చెందకుండా అవసరానికి తగ్గట్టుగా వాడుకోవాలని సూచించారు. యాసంగిలో జిల్లాలో 3,41,683 ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలు సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటివరకు 2,04,600 ఎకరాల విస్తీర్ణంలో రైతులు పంటలు సాగు చేశారని తెలిపారు. ఇంకా 1,37,083 ఎకరాల్లో సాగు విస్తీర్ణం రావాల్సి ఉన్నట్లు సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు వరి 1,75 వేల ఎకరాల్లో, మొక్కజొన్న 26,603, జొన్న 856, అనుములు 20, మినుములు 192, శనగ 135, వేరుశనగ 554, ఆవాలు 185, చెరుకు 338, మిర్చి 717ఎకరాల్లో సాగు చేసినట్లు వివరించారు.

నేడు పలుచోట్ల పవర్‌కట్

జగిత్యాల, జనవరి 18: జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 11 కేవీ లైన్‌కు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనుల దృష్ట్యా జగిత్యాల టౌన్-3 సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ రోడ్, భవానీనగర్, అయ్యప్ప కాలనీ, పద్మనాయక ఏరియా, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్, నర్సింగాపూర్ రోడ్, బుడగజంగాల కాలనీ, జడ్పీ కార్యాలయం ఏరియాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, అలాగే రూరల్ మండలంలోని మోరపల్లి గ్రామంలో 11కేవీ విద్యుత్ లైన్‌కి దగ్గర ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు పనుల దృష్ట్యా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మోరపల్లి గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ దొంతి శ్రీధర్ తెలిపారు.

జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం

జగిత్యాల రూరల్, జనవరి 18: జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జగిత్యాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా అధ్యక్షతన శుక్రవారం జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు, ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలపై సభ్యులు చర్చించారు. సమావేశంలో ప్రభత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, జగిత్యాల, మెట్‌పల్లి ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, అట్రాసిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మల్లాపూర్, జనవరి 18: మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో పోలీస్‌శాఖ, మై చాయిస్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి గురువారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీసీఎస్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయాలన్నారు. ఇక్కడ మండల వైద్యాధికారిణి వాహిని, ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ సుధాకర్, ప్రిన్సిపాల్ అలీమొద్దీన్, హెడ్ కానిస్టేబుల్ అశోక్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల, జనవరి 18: పట్టణంలోని వాసవి కల్యాణ భవనంలో గురువారం శ్రీరాముడి విజయయాత్ర కర పత్రాన్ని నిర్వాహకులు ఆవిష్కరించారు. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని వాసవి కల్యాణ భవనంలో శ్రీరాముడి కల్యాణం, పురవీధుల గుండా ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పాలెపు రామకృష్ణ శర్మ తెలిపారు.

వైభవంగా సామవేద పారాయణం

ధర్మపురి, జనవరి 18: ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో హైదరాబాద్‌కు చెందిన శ్రీప్రేమిక వరద వేద పరిపాలన సభ వారి ఆధ్వర్యంలో గురువారం వేద పారాయణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రభుత్వ ఆకాంక్ష, ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీ ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజైన గురువారం 21 మంది వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని : ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖల ఆదేశాల మేరకు ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో వేద పారాయణం, హోమాలు నిర్వహించనున్నట్లు విప్ లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విప్ స్వామివార్లను దర్శించుకోగా పండితులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈవో సంకటాల శ్రీనివాస్, రెనోవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ సంగనబట్ల దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు, కార్యదర్శులతో సమావేశం

జగిత్యాలరూరల్, జనవరి 18: జగిత్యాల రూరల్ మండలంలోని ఎంపీటీసీ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, లైన్ డిపార్ట్‌మెంట్ శాఖల అధికారులతో ఎంపీడీవో రాజేశ్వరి గురువారం సమావేశం నిర్వహించారు. ఎంపీవో రవిబాబు, పర్యవేక్షకుడు గంగాధర్ పాల్గొన్నారు.

కోడిపందెం శిబిరంపై పోలీసుల దాడి

రూ. 4,500 నగదు, మూడు పందెం కోళ్లు, పలు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

మల్లాపూర్, జనవరి 18: ముత్యంపేట గ్రామ శివారులోని చక్కెర కర్మాగారం పరిసర ప్రాంతంలో నిర్వహిస్తున్న కోడి పందెల శిబిరంపై మెట్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ గురువారం సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్కడ ఉన్న రూ. 4500 నగదు, మూడు పందెం కోళ్లతో పాటు, పలు ద్విచక్ర వాహనాలు, ఓ కారును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. అలాగే కోడిపందెం ఆడుతున్న ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఎస్ఐ నవీన్‌కుమార్, సిబ్బంది రషీద్, సురేశ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీలు అమలు చేయని బీజేపీకి స్థానం లేదు

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్

జగిత్యాల, జనవరి 18: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై విభజన హామీలను అమలు చేయకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి విమర్శించారు. గురువారం పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మణికంఠరెడ్డి హాజరై మాట్లాడారు. నూతన జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేయాలని కోరారు. యువతకు 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికలకు ముందు మోదీ చెప్పారని, కానీ ఇప్పటికీ వారికి చేసిందేమీలేదని, నిజామాబాద్, కరీంనగర్ ఎంపీలు విద్యా వ్యవస్థ, యువత నిరుద్యోగంపై ఒక్క ప్రశ్న కూడా అడగరని కానీ యువతను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ వ్యతిరేకి బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శివసాయిరెడ్డి, అక్రమ్ మాలిక్, మేకల సంజయ్, శివ